క్లుప్తంగా

సీఎంను కలిసిన కృపారాణి



వినతిపత్రం పరిశీలిస్తున్న సీఎం జగన్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ) : విశాఖపట్నంలో ఇన్ఫోసిస్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రం అందించారు.

ఎన్నికలకు సిద్ధంకండి



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

పలాస: త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డాక్టరు సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస మండలం బొడ్డపాడులో సోమవారం కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సర్పంచ్ తామాడ మదన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీటీసీ మద్దిల పాపారావు మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పైల చిట్టిబాబు, దువ్వాడ రవి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సాయం



రూ.10 వేలు అందిస్తున్న సొసైటీ ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: అమలపాడుకు చెందిన బొడ్డు రమేష్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో రెండు నెలలుగా చికిత్స పొందుతుండడంతో సోమవారం ఉద్దానం హెల్పింగ్ సొసైటీ అతని చికిత్స కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించింది. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు కీలు విజయ్‌కుమార్, అధ్యక్షుడు బి.తిరుపతిరావు, వాసుదేవరావు, విశ్వనాథం, కమల, లోలాక్షి, సునీల్, చలపతిరావు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు సామగ్రి పంపిణీ



సామగ్రితో బాలికలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కాశీబుగ్గ: పలాస రాజమ్మకాలనీలోని పోస్ట్‌మెట్రిక్ బీసీ బాలికల హాస్టల్ విద్యార్థినులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హ్యాండ్‌వాష్‌లు, శానిటైజర్‌లు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రోణంకి హేమాచలం, కార్యదర్శి తమ్మినేని మాధవరావు, ట్రెజరర్ నెమలపురి అప్పారావు, కొర్రాయి బాలకృష్ణ, పైల జవహర్, కొండలరావు, హాస్టల్ వార్డెన్ డి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డొంకపోలమ్మ ఆలయ వార్షికోత్సవం



సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు

ఇచ్ఛాపురం రూరల్: డొంకూరు గ్రామ దేవత డొంకపోలమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డ మోహనాంగి, బుడ్డ కళ్యాణ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి

నందిగాం: వంశధార కాలువ ద్వారా సాగునీరు అందక నందిగాం మండలంలో పంటలు పూర్తిగా ఎండిపోయి నాశనమవుతున్నాయని, రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు వినతిపత్రం అందించారు. ఆయనతో పాటు నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉన్నారు.



టెక్కలి: బూరగాంలో పౌష్టికాహార ప్రదర్శన తిలకిస్తున్న సర్పంచ్ సంజీవరావు, నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి



నందిగాం: దేవళభద్రలో పోషకాహార పదార్థాలను పరిశీలిస్తున్న రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



కంచిలి: పోలేరులో మందులు అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైద్యులు

పేదల చెంతకు మెరుగైన వైద్యం

పేద, సామాన్య కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు. సోమవారం పలు పంచాయతీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



సోంపేట: ఎర్రముక్కాంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సంతబొమ్మాళి: రోగులకు మందులు అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి



సంతబొమ్మాళి: వడ్డితాండ్రలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



కాశీబుగ్గ: బత్తులవీధి శిబిరంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, వైస్ చైర్మన్ సురేష్‌బాబు



వజ్రపుకొత్తూరు: మంచినీళ్లపేటలో మందులు పంపిణీ చేస్తున్న ప్రత్యేకాహ్వానితుడు ఉదయ్‌కుమార్



మందస: సొండిపూడిలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



పలాస: లక్ష్మీపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం



ఇచ్ఛాపురం రూరల్: కీర్తిపురంలోపోషకాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ



కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురంలో వైద్య శిబిరంలో పాల్గొన్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు

బాల్య వివాహాలు అరికడదాం

సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా అందరూ సహకరించాలని వక్తలు పిలుపునిచ్చారు. వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాల నియంత్రణలో భాగంగా ప్రతి పంచాయతీలోనూ స్వయం సహాయక సంఘ మహిళలతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ వీధుల్లో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వైకేపీ అధికారు లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మందస: మందసలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు, సిబ్బంది



ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా సంఘాల సభ్యులు



వజ్రపుకొత్తూరు రూరల్: హుకుంపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



వజ్రపుకొత్తూరు: బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



టెక్కలి: కంద్రవీధిలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామైక్య సంఘాల సభ్యులు



సోంపేట: ర్యాలీలో పాల్గొన్న మహిళలు, ప్రజాప్రతినిధులు

సంక్షేమంతో పేదల జీవితాల్లో వెలుగులు

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. బారువ-1, 2 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు అందజేశారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, ఉపసర్పంచ్ పెద్దింటి రాజేశ్వరరావు, ఎంపీటీసీలు మద్ది సునీత, తామాడ పద్మావతి, పార్టీ నాయకులు అమర లోకనాథం, మేరుగు తిరుపతి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బారువ పంచాయతీలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్

ఆక్రమణలు తొలగించాలని వినతి

టెక్కలి: టెక్కలి చేరీవీధి ఊరచెరువు నుంచి గోపినాథపురం, ధర్మనీలాపురం చుట్టుపక్కల పంట పొలాలకు సాగునీరు అందించే 49ఆర్-1 ఆర్ సాగునీటి కాలువలో ఆక్రమణలు తొలగించాలని గోపినాథపురం రైతులు కోరారు. ఈ మేరకు సోమవారం టెక్కలిలో నిర్వహించిన స్పందనలో సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్‌కు వినతిపత్రం అందించారు. కోటబొమ్మాళి మండలం కొప్పలపేట చెరువులో ఆక్రమణలు తొలగించాలని కె.మల్లయ్య ఫిర్యాదు చేశారు.



టెక్కలి సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గోపినాథపురం రైతులు

మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

నందిగాం: రాష్ట్రంలో మళ్లీ జగనన్న ప్రభుత్వమే వస్తుందని టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. సోమవారం నందిగాం సీతారామ కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు అధ్యక్షతన, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ జడ్యాడ జయరాం ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించారని, అందుకే మళ్లీ రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో నాయకులు పోలాకి మోహనరావు, కణితి నారాయణమూర్తి, రేగల కూర్మారావు, మాదిన గోపాలకృష్ణ, బొంగి మోహనరావు, బొండి హనుమంతురావు, సైలాడ లావన్న, మళ్ల సీతారాం, దీర్ఘాశి కృష్ణారావు, కూన శాంతారావు, మలియా కృష్ణారావు, కంచరాన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

18న మున్సిపాలిటీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పురుషోత్తపురం-1లో ఈ నెల 18న ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ నాగేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పలాస ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జరిగే ఈ శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కవిటి: మండలంలోని శిలగాంలో బల్లెడ ఆనంద్ బాబు చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని, కె.కొత్తూరులో సీనియర్ వైఎస్సార్‌సీపీ నేత పినింటి బాబూరావు సోదరి మరణించడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోండి

కవిటి: రాజపురం ఏపీమోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వాలీబాల్ సంఘం సెక్రటరీ బల్లెడ రమేష్ అన్నారు. సోమవారం సుమారు 36 మంది బాలబాలికలకు ఆటలో మెలకువలు నేర్పించారు. అనంతరం మార్నింగ్ ఫుడ్ అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహక శిక్షకుడు మజ్జి నేతాజీ పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా అమ్మవారు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయాలు, మండపాల వద్ద అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సోమవారం గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: భవానీనగర్‌లో గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు



ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేశుపేటలో గాయత్రిదేవి అవతారంలో బొహిదేహి అమ్మవారు



కవిటి: పూజలందుకుంటున్న దుర్గామాత

పేదల సంక్షేమమే ధ్యేయం

కోటబొమ్మాళి: పేదల అభివృద్ధే సీఎం జగన్ ధ్యేయమని టెక్కలి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సంపతిరావు రాఘవరావు అన్నారు. సోమవారం నీలంపేట సచివాలయం పరిధిలోని కూర్మనాథపురంలో గడపగడపకూ మనప్రభుత్వం నిర్వహించి పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, నాయకులు దువ్వాడ హైంధవి, అల్లు కళ్యాణి, సర్పంచ్ మెట్ట ఈశ్వరమ్మ, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సుంకరి జనార్దనరావు, గురువెల్లి కేశవరావు, సనపల కృష్ణమూర్తి, ఎంపీటీసీలు బొడ్డు చెంచులు, పూజారి సత్యం, సింగూరు వాసు, గెడ్డవలస నాగభూషణరావు, సింగూరు నారాయణరావు, బమ్మిడి శ్రీనివాస్, రాంపాత్రుని శివారెడ్డి, ఎ.సురేష్ పాల్గొన్నారు.



బుక్‌లెట్ అందిస్తున్న సంపతిరావు రాఘవరావు, నాయకులు

రాపాకకు సత్కారం

వజ్రపుకొత్తూరు రూరల్: ఇటీవల జిల్లా యాదవ కుల సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన రాపాక చిన్నారావుకు గరుడబద్రలో సోమవారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ గిరిజ, ఉప సర్పంచ్ ఎం.పార్వతి, యువజన సంఘ అధ్యక్షుడు వై.సంతోష్, వైఎస్సార్ సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, నరేష్, వి.ఢిల్లేశ్వరరావు, ఎం.చందు, చినబాబు, కె.విప్లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారావును సన్మానిస్తున్న గరుడబద్ర గ్రామస్తులు

పాఠశాలలకు వంటపాత్రల పంపిణీ

పలాస: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సోమవారం మండల విద్యాశాఖ సిబ్బంది వంటపాత్రలు, టాయ్‌లెట్ సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీనివాసరావు, సత్యం, సిబ్బంది పాల్గొన్నారు.

భూహక్కు భూ రక్షపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న టెక్కలి డీఎల్‌డీఓ ఐ.వి.రమణ తదితరులు

కోటబొమ్మాళి/సంతబొమ్మాళి/కవిటి/వజ్రపుకొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేదవాడికీ తన ఆస్తిహక్కు పత్రాల్ని అందించే ఉద్దేశంతో చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాల్లో సోమవారం ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.